# Minister of State for External Affairs Smt. MeenakashiLekhi's visit to Serbia (10-13 October, 2021)

October 14, 2021

# విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి గౌరవనీయ శ్రీమతి మీనాక్షి లేఖి సెర్బియా పర్యటన (అక్టోబర్ 10-13, 2021)

అక్టోబర్ 14, 2021

1. అలీనోద్యమం (నామ్) 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బెల్గ్రేడ్‌లో 2021 అక్టోబర్ 11-12 మధ్య జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో, ప్రధాన మంత్రి ప్రత్యేక దూతగా విదేశీ వ్యవహారాలు మరియు సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి (ఎంఓఎస్) గౌరవనీయ శ్రీమతి మీనాక్షి లేఖి భారత బృందానికి సారథ్యం వహించారు.

2. సదస్సు ప్లీనరీ సెషన్‌లో ప్రసంగించిన సందర్భంగా అంతర్జాతీయ పరిణామాలను నామ్ సభ్యదేశాలు సందర్భోచితంగా వ్యవహరిస్తూ, అంతర్జాతీయంగా ప్రభావితం చేయడాన్ని కొనసాగించాలని ఎంఓఎస్ పిలుపునిచ్చారు. వాతావరణ మార్పు, ఉగ్రవాదం, కోవిడ్19 మహమ్మారిని ఎదుర్కోనడం వంటి కీలకమైన సమకాలీన అంశాలపై ఎన్ఏఎం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ప్రపంచ ఆరోగ్య అవసరాలను తీర్చడంలో తన నిబద్ధతకు నిదర్శనంగా 93 దేశాలకు భారత్ 7 కోట్ల పైగా టీకా డోసేజీలను సరఫరా చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు.

3. అత్యున్నత స్థాయి నామ్ సమావేశం సందర్భంగా ఉగాండా విదేశాంగ మంత్రి జనరల్ జెజె ఒడోంగోతో ఎంఓఎస్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. 2023 నుండి ఉగాండా సారథ్యంలో నామ్‌ను మరింత పటిష్టం చేసేందుకు, పునరుత్తేజం కోసం తీసుకోదగిన చర్యల గురించి చర్చించారు.

4. ఈ పర్యటన సందర్భంగా సెర్బియా అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ అలెగ్జాండర్ వ్యూసెక్, సెర్బియా ప్రధాని గౌరవనీయ ఆనా బిర్నాబిక్‌ను ఎంఓఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప ప్రధాని మరియు వ్యవసాయ, అటవీ, జల నిర్వహణ శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ బ్రానిస్లావ్ నెడిమోవిక్, ఉప ప్రధాని మరియు రక్షణ శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ నెబోసా స్టెఫానోవిక్, ఉప ప్రధాని మరియు సాంస్కృతిక మరియు సమాచార శాఖ మంత్రి గౌరవనీయ Ms. మజా గోజ్కోవిక్, వాణిజ్యం, పర్యాటకం మరియు టెలికమ్యూనికేషన్స్ శాఖ మంత్రి

గౌరవనీయ Ms. టాట్జానా మాటిక్, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ నికోలా సెలాకోవిక్‌లతో ఆమె విడివిడిగా సమావేశమయ్యారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ఈ సంబంధాలను మరింత పటిష్టంచేసుకోవాలన్న ఆకాంక్షను చర్చల సందర్భంగా ఇరు పక్షాలు వ్యక్తం చేశాయి. పర్యటన సందర్భంగా భారత్, సెర్బియా మధ్య సాంస్కృతిక మార్పిడి ప్రోగ్రామ్‌పై సంతకాలు చేశాయి.

5. సెర్బియాకు చెందిన యోగా అధ్యాపకులు, అభ్యాసకులతో పాటు యోగా మాస్టర్ క్లాస్‌లో ఎంఓఎస్‌తో కలిసి సెర్బియా ప్రథమ పౌరురాలు గౌరవనీయ Ms. తమారా వ్యూసెక్ కూడా పాల్గొన్నారు.

6. బెల్‌గ్రేడ్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్ర అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి ఎంఓఎస్ ప్రసంగించారు. లంచ్ సమావేశం సందర్భంగా ఎంపిక చేసిన ఇండాలజిస్టులు, ఇండోఫైల్స్ బృందంతో కూడా ఆమె ఇష్టాగోష్టిగా చర్చించారు.

7. చారిత్రక సాంస్కృతిక సంస్థ మాటికా సరిస్కాను ఎంఓఎస్ సందర్శించారు. ప్రాచీన భారతీయ గ్రంథాలకు సెర్బియన్ అనువాదాలు, ఈ సందర్భంగా ఆమెకు బహూకరించబడ్డాయి.

8. మహాత్మా గాంధీ మరియు గురుదేవ్ రవీంద్రనాథ్ టాగోర్ స్మృతిగా ఏర్పాటు చేసిన స్థూపాలకు ఎంఓఎస్ నివాళులు అర్పించారు.

9. భారత్, సెర్బియా మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ పర్యటన దోహదపడింది. రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరిన్ని రంగాలకు విస్తరించుకోవాలని ఇరు పక్షాలు తీర్మానించుకున్నాయి.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 14, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.